# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 11 ఏప్రిల్, 2025 | పేజీలు : 06


## ఆల్ఫోర్స్‌లో ముగిసిన ఒలంపియాడ్ ఫెడరేషన్ తరగతులు




వివరాలు మెయిన్‌లో...

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్

**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి** : భారత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్ పర్యవేక్షణలో సబ్ డివిజన్ సిబ్బందితో పెద్దపల్లి రైల్వే స్టేషన్, బస్టాండ్ ఎక్కువ జన సంచారం తో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ పార్సిల్‌లను, బ్యాగ్‌లను తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్, బాంబు స్క్వాడ్‌లతో తని ఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమా నాస్ప ద వ్యక్తులను గమనిస్తే, వస్తువులు కనిపిస్తే,సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచా రాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ తనిఖీలలో పెద్దపల్లి ఎసిపి, జి.కృష్ణ, పెద్దపల్లి సిఐ, ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మ ణ్ రావు, మల్లేష్, మధు కర్, నరేష్ బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- 13న ఉదయం 11గంటల నుండి పరీక్ష
- ప్రతి కేంద్రంలో సిసి కెమెరాలు ఉండాలి
- విద్యార్థులకు అనుగుణంగా ఆర్టీసి బస్సులు నడపాలి
- పాలిసెట్ నిర్వహణపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి** : ఈ నెల 13వ తేదినా పాలిసెట్ నిర్వహణకు పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పాలిసెట్ నిర్వహణపై ఆయా శాఖల అధికా రులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో శనివారం సమీక్ష సమా వేశం నిర్వహించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ పాలిటెక్నిక్ డిప్లమో కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థులకు జిల్లాలో ఈ నెల 13వ తేదినా ఉదయం 11నుండి 1.30 గంటల వరకు టిజి పాలిసెట్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

### ఏడు కేంద్రాలు... 2136 మంది విద్యార్థులు.

జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి కేంద్రంలో సిసి కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన బస్సులు నడపాలని ఆర్టీసి అధికారులకు సూచించారు. ప్రశ్నాపత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని, కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సెస్, వైద్య అదికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటే శ్వర్లు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర చారి, జిల్లా వైద్యాధికారి డా. రజిత, సిరిసిల్ల తహశీల్దార్ మహేష్, సెస్, ఆర్‌టిసి, మున్సిపల్ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, 44కార్మిక చట్టాలను అమలు చేయాలి

## ఏఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్స్ విడుదల




**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు కోసం ప్రవేశపెట్టిందని, దీని వల్ల దేశంలో ఉన్న కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణిలో కూడా కాంట్రాక్టు కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పంపిన సమ్మె వాల్ పోస్టర్స్‌ను ఆయన పలువురు నాయకుల తో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక వర్గాన్ని బానిసత్వ పరిస్థితులను పెంపొందించే విధంగా ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల కు వ్యతిరేకంగా గత కొన్ని సంవత్సరాలుగా కార్మిక కోడులను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయా లని, కార్మికుల ప్రయోజనాలను, చట్టాలను కాపాడాలని దేశ వ్యాప్తంగా 27 సార్లు సమ్మె చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మే 20 న దేశవ్యాప్త సార్వ త్రిక సమ్మె లో దాదాపు 50 కోట్ల మంది కార్మికులు పాల్గొన నున్నారని, దీన్ని బట్టి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతుందని ఆయన అన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, వారి సంక్షేమం కోసం, ఉద్యోగ భద్రత కోసం ఈ సమ్మె లో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు అబ్దుల్ ఘని, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్ళపెల్లి మల్లయ్య, నాయకులు జైపాల్ రెడ్డి,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బపై అవగాహన



ప్రజాపక్షం/జమ్మికుంట : జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల గంగారం చెరువు వద్ద ఉపాధి హామీ కూలీలకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వడదెబ్బ లక్షణాలు, తీసుకో వాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏఎన్‌ఎం తిరుమల, ఆశా కార్యకర్త సరిత తదితరులున్నారు.

## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ



ప్రజాపక్షం/రామడుగు : మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా పనిచేస్తున్న సభ్యులకు డిజిటల్ గుర్తింపు కార్డులను గంగాధర మండల టిడిపి అధ్యక్షుడు మల్యాపురం రాజేశం గౌడ్, కొడిమ్యాల మండల అధ్యక్షుడు గుర్రం నరసయ్య గౌడ్, వైద భూపతి ఆద్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు సంతాపం తెలిపారు. తెలుగు యువత నాయకులు పూరెళ్ల మనోజ్ కుమార్, జిల్లా నాయకులు జవ్వాజి కాంతయ్య,గంటె మునీందర్, ఉప్పు నారాయణ, మాదం చిరంజీవి, అనుపురం శ్రీనివాస్, రామోజీ కిషన్, గంటె సుమన్ తదితరులున్నారు.

## ఉద్యమకారుల బయోడేటాలు ఇవ్వండి

### ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు సుధాకర్



ప్రజాపక్షం/ముత్తారం : తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులు తమ బయోడేటాలు ఇవ్వాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు బండారి సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు సీమా శ్రీనివాస్,మంథని నియోజకవర్గం ఇన్చార్జి గోగుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గోని కేసులు అయినా వారితో పాటు ఉద్యమంలో పాల్గొని కేసులు అయినా వారి కేసులకు సంబంధించిన ఎఫ్ ఐ ఆర్ కాపీ లతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఫోటోలు ఇవ్వాలని కోరారు.ఈనెల 15 వ తేదీ లోపు ప్రతి ఒక్కరు మండల అధ్యక్షులకు ఇవ్వాలని సదానంద కోరారు.

## నెల వేతనాన్ని విరాళంగా అందజేసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/గంగాధర : చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సైతం దేశ రక్ష నిధికి ఒక నెల వేతనాన్ని అందజేసి తన గొప్ప మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నిజ భారత సైన్యానికి మద్దతుగా నిలబడుతానని, సరిహద్దుల్లో పాకిస్తాన్ ముష్కరులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. దేశ ప్రజలు గర్వించే విజయాలను అందిస్తున్న భారత సైన్యానికి పూర్తి సంఘీభావం తెలుపుతున్నానని పేర్కొన్నారు. పహల్గాంలో అమాయక ప్రజల ఉసురు తీసి విర్రవీగుతున్న ఉగ్రమూకలు, వారిని భారతదేశం పైకి ఉసిగొలిపిన పాకిస్తాన్‌కు ఆపరేషన్ సింధూర్ పేరుతో ఇండియన్ ఆర్మీ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తోచిన విధంగా దేశ రక్షణ నిధికి విరాళం అందజేయాలని సూచించారు.

## పత్రిక స్వేచ్ఛను హరించడం సరికాదు



ప్రజాపక్షం/హుజూరాబాద్: పత్రిక స్వేచ్ఛను హరించడం సరైంది కాదని,సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసుల దాడి హేయమైన చర్య అని టియూడబ్ల్యుజె(ఐజెయూ) జిల్లా ఉపాధ్యక్షులు నంబి భరణి కుమార్, హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్‌లు అన్నారు. ధనుంజయ రెడ్డి ఇంటిపై ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు దాడి చేయడం నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాత్రికేయులపై దాడులు మాను కోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చిరుకమరి సత్యరాజ్, ముస్కె శ్రీనివాస్, మచ్చిక చందు, పడాల రమేష్, కేదాసి శ్రీధర్, బత్తుల రాజలింగం, మంతెన కిరణ్ బాబు, సాగర్, అర్షల్ అజీమ్, కుడికాల సాయిలు, ఫహీం, నాగవెల్లి రాజు, భారత రజనీకాంత్, గోస్కుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాల వారు సోదర భావంతో మెలగాలి



ప్రజాపక్షం/చొప్పదండి: భారత్ పాక్ సరిహద్దుల్లో జరుగుతున్న యుద్ధం నేపథ్యం లో స్థానికంగా అన్ని మతాల వారు సోదరభావంతో నడుచుకోవాలని చొప్పదండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ సూచించారు. చొప్పదండి పోలీస్ స్టేషన్ స్టేషన్‌లో మండలంలోని శాంతి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని మతాల వారు సోదరభావంతో నడుచుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను, వదంతులను నమ్మొద్దని, రెచ్చగొట్టే ప్రసంగాలు సోషల్ మీడియాలో పోస్టు చేయొద్దన్నారు. కార్యక్రమంలో చొప్పదండి ఎస్సైలు మామిడాల సురేందర్, మనీషా, శాంతి కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరాల పరిశీలన



ప్రజాపక్షం/ముత్తారం : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ హరిప్రసాద్ సూచించారు. శనివారం ముత్తారం మండలంలోని మైదంబండ,మచ్చుపేట, ఖమ్మంపల్లి, జిల్లెల్లపల్లి తోపాటు తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో వేసవి సెలవుల్లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులను ఎంఈఓ హరిప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు డ్రాయింగ్, క్రీడలు,పెయింటింగ్, యోగా తదితర ఉపయోగకరమైన రంగాల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తోపాటు వాలంటరీ లు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత



ప్రజాపక్షం/ముత్తారం : ద్విచక్ర వాహనంపై గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని శనివారం పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం దుబ్బపేట గ్రామానికి చెందిన అజ్మీర సనత్ కుమార్ ఏపీ 15ఎస్ 7467 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై 30 లీటర్ల నాటు సారాతో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి వస్తుండగా గ్రామ శివారులో ముత్తారం పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా 30 లీటర్ల గుడుంబా పోలీసులు పట్టుకొని సనత్ కుమార్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ముత్తారం ఎస్సై నరేష్ తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా గుడుంబా అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ అన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/చొప్పదండి : జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రదాడికి పాల్పడ్డ దాయాది దేశం పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ చర్య విజయవంతం అయి నందుకు బిజెపి జిల్లా పార్టీ ఆదేశాల మేరకు చొప్పదండి పట్టణంలో భక్తాంజనేయ ఆలయంలో బిజెపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో భారత జవాన్లకు భారత పౌరులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, నాయకులు బత్తిని ప్రశాంత్, శ్రవణ్, రాజన్నల రాజు, గుండేటి శివశంకర్, తాడూరి రమణాచారి, గోపన్న, రాకేష్, చందు తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/శంకరపట్నం: మండల పరిధిలోని గద్దపాక గ్రామంలో శనివారం 2012–13 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపా ధ్యాయులు లింగారెడ్డి, రాజపాపయ్య, భాస్కర్, మల్లయ్య, శోభారాణి, హత్య కౌసల్యలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి మండలంలోని ఆర్నకొండ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. చొప్పదండి ఎస్ఐ సురేందర్ తెలిపిన వివరాల ప్రకారం చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన చీకట్ల శంకరయ్య గ్రామ శివారులోని మామిడి తోటలో నీళ్లు కట్టి కమ్మర్ ఖాన్‌పేట ఎక్స్‌రోడ్డు వద్ద గల టీ స్టాల్‌లో టీ తాగి రోడ్డు దాటే క్రమంలో ధర్మారం నుంచి కరీంనగర్ వైపు వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో శంకరయ్య కింద పడడంతో తల వెనుక బాగంలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానికులు 108లో ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు కూతురు ప్రేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ తెలిపారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలంలోని ఐత రాజుపల్లి గ్రామానికి చెందిన దాసరి మల్లారెడ్డి అనారోగ్య కారణ ంగా ఇటీవల మృతి చెందాగా వారి కుమారులు సంపత్ రెడ్డి,సీడ్ రాజిరెడ్డి ఆర్.ఎం.పి,లను పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనో హర్ రెడ్డి గ్రామానికి చెందిన స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీ దీకొండ భూమేష్ కుమార్, మాజీఎంపీటీసీ ఎర్రం విజయ రమణారెడ్డి , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి మధుసూదన్ రెడ్డి,డాక్టర్ దాసరి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**ప్రజాపక్షం/ముత్తారం** :నిరుపేదల ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్ ఆధ్వర్యంలో కరీంనగర్ సన్ రైజ్ హాస్పిటల్ వైద్య బృందం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శనివారంపెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,సన్ రైజ్ ఆస్పత్రి వైద్యులు, మాజీ సర్పంచ్ గోవిందుల పద్మఆనంద్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చొప్పరి సదానందం మాట్లాడుతూ..ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో మాజీ సర్పంచ్ గోవిందుల పద్మఆనంద్ ఈఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే గ్రామ ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన 128 మందికి గుండె, మూత్ర కోశ, నరాల తోపాటు తదితర సంబంధిత రోగులకు జనరల్ సర్జన్, జనరల్ వైద్యులు వైద్య సేవలు అందించి సలహా ఇచ్చారని,ఈసీజీ, రక్త పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సన్ రైజ్ హాస్పిటల్ వైద్య బృందంతో పాటు బక్కతట్ల వినీత్ యాదవ్, గాదం శ్రీనివాస్,చెల్కల జితేందర్ యాదవ్, సురేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళికి ఘన నివాళి



**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి నిమ్మపల్లి గ్రామస్థులు పూలు వేసి, జోహార్ మురళి నాయక్ అంటూ నినాదాలు చేశారు. దేశ రక్షణ కోసం జరిగిన యుద్ధంలో వీర మరణం చెందడం గర్వించదగిన విషయం అని అమరుడు మురళి నాయక్ కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇచ్చి ఆర్థికంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జీ బానోత్ నరేష్ నాయక్, నాయకులు ఎండి. అజీమ్ పాషా, బాశెట్టి నాగరాజు, వాల్య నాయక్, గూడూరి నరహరి, దొంతరవేని శ్రీనివాస్, మల్యాల మనో జ్ కుమార్, ఆవుదూత శ్రీధర్, రాజునాయక్, మధుకర్, ఎలగందుల లవణ్ కుమార్, దప్పుల సంతోష్, ఇస్లావంత్ రాజు, మోహన్, భూపతి, పంతుల్, ఎల్లయ్య, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## 24గంటల్లోనే దొంగలను పట్టుకున్న సుల్తానాబాద్ పోలీసులు

అదుపులోకి తీసుకున్న 15 కిలోల ఇత్తడి సామాగ్రి

వివరాలను వెల్లడించిన ఎస్సై శ్రావణ్ కుమార్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ దొంగతనాలుచేసి జల్సాగా జీవితం గడపాలని ఆలోచించిన ఇద్దరు దొంగలను 24 గంటలు గడవక ముందే సుల్తానాబాద్ పోలీసులు చాకచక్యంగా చేదించి అదుపులోకి తీసుకున్నారు.ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మి నంబలాద్రి దేవాలయంలో అర్థరాత్రి సమయంలో ఇద్దరు దొంగలు చోరీకి పాలుపడ్డారు.ప్రస్తుతం పెద్దపల్లి శాంతినగర్‌లో ఉంటున్న జూలపల్లి మండలం తెలుకుంట గ్రామానికి చెం దిన.కుర్ర రవి(25) సంవ త్సరాలు రవి మిత్రుడు పెద్దపల్లి శాంతి నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ ఎండి అన్వర్ ఇద్దరు కలిసి సులభంగా డబ్బులు సంపాదించి జల్సాగా జీవించాలని,గతంలో రవి కి దొంగతనంలో అనుభవం ఉండడంతో దొంగతనానికి పాల్పడితే జల్సాగా బతకవచ్చని ఆలోచనతో సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు రెక్కీ నిర్వహించి దేవాలయంలో గంగాళంతో పాటు యాగశాల వద్ద ఉన్న నాగే పడిగే రెండింటి బరువు 15 కిలోలు రెండు ఇత్తడివి చోరీకి పాల్పడి వాటిని విక్రయించేందుకు కరీంనగర్ తరలిస్తుండగా నారాయణపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించాలని ఇద్దరిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## లేబర్‌కోడ్స్ రద్దు కోసం 20న సార్వత్రిక సమ్మె

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్** : మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ముద్రించిన పోస్టర్ ను సిఐటియు జిల్లా కార్యదర్శి సుల్తానాబాద్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వద్ద రైస్ మిల్ ఆపరేటర్స్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలనిఅన్నారు. కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు నష్టం చేసి, యజమానులకు లాభం చేసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయరాదని సూచించారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల, ధరలు నియంత్రించాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.తదితర డిమాండ్లతో మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని కార్మిక ఉద్యోగ సంఘాలు పిలుపు ఇచ్చాయని అన్నారు.అందులో భాగంగా మన పెద్దపల్లి జిల్లాలోని సింగరేణి,ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్సిఎల్, బసంత నగర్ సిమెంట్ కంపెనీ, రైస్ మిల్లు పరిశ్రమలతో పాటు జిల్లాలోని అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల సిఐటియు కన్వీనర్ తాండ్ర అంజయ్య, అధ్యక్షులు మాతంగి రాజమల్లు, మిల్ ఆపరేటర్స్ యూనియన్ నాయకులు పూసాల సంపత్, కిరణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ను శనివారం ఆవిష్కనించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యంగా మన ప్రియతమ నాయకులు పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించే యాత్రకు పెద్ద ఎత్తున కరీంనగర్ కు వేములవాడ నుంచి హిందువులను బయలుదేరి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పుడు దేశంలో జరుగుతున్న దాడులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ నుండి పెద్ద ఎత్తున కరీంనగర్ హిందూ ఏక్తా యాత్రకు 22 రోజున పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కోల కృష్ణ, రేగుల మల్లికార్జున్, రేగుల రాజ్ కుమార్, వివేక్ రెడ్డి, కట్కం శీను, అన్నం నరసయ్య,గుంటి కనకయ్య, గుడిసె మనోజ్, వాసం మల్లేశం, బిల్ల కృష్ణ హరి, సగ్గు రాహుల్, నామాల శేఖర్, సాయి, రేగుల శ్రీకాంత్, రంజిత్ రెడ్డి, తడుక రాజు, బచ్చు వంశీ, నాగరాజు, హరీష్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జువ్వాడి సేవలు మరువలేనివి

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాధాయ శాఖ మాజీ మంత్రి, జగిత్యాల జిల్లా బుగ్గారం మాజీ శాసనసభ్యులు జువ్వాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం రత్నాకర్ రావు 5వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల పద్మ నాయక సంక్షేమ సంఘం నెలకొల్పిన జువ్వాడి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి సంఘం నాయకులతో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధి, సంక్షేమం కోసం రత్నాకర్ రావు పరి తపించేవారన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమానికి పాటు పడడమే కాకుండా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎత్తిపోతల పథకాలను పెట్టి రైతుల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో ముప్పాల రాంచందర్ రావు,అయిలేని సాగర్ రావు, మాదాడి సుధాకర్ రావు, బోయినిపెల్లి ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్** : సుల్తానాబాద్ పట్టణంలో హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో 18 వ తారీఖున సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించే హనుమాన్ శోభయాత్రను విజయవంతం చేయాలని పట్టణ హనుమాన్ భక్త బృందం వారు కోరారు. శోభయాత్ర పట్టణంలోని శివాలయం వద్ద ప్రారంభమై పురవీధుల గుండా కొనసాగుతుంది అని కాషాయం జండాలతో, కాగడాలతో, డప్పు చప్పులు, డీజే లతో నిర్వహించే శోభయాత్ర రథంపై హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, హనుమాన్ దీక్ష స్వీకరించిన స్వాములతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిహనుమాన్ భక్తబృందం వారు విజ్ఞప్తి చేశారు.

## ఇద్దరి మృతికి కారణమైన డ్రైవర్‌కు జైలు శిక్ష

**ప్రజాపక్షం/సుల్తానాబాద్** : రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతికి కారణమైన డ్రైవర్ కు 10 నెలల జైలు శిక్ష సుల్తానాబాద్ సివిల్ కోర్టు జూనియర్ జడ్జి దుర్గం గణేష్ విధించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం 2016 సంవత్సరంలో మండలంలోని నారాయణపూర్ ఎక్స్ రోడ్ సుగ్లాం పల్లి వద్ద అజాగ్రత్తగా అతి వేగంగా లారీని నడుపుతూ వచ్చిన లారీ డ్రైవర్ ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ పొన్నాల రవికి తీవ్ర గాయాలు కాగా ట్రాక్టర్ లో ఉన్న మరో ఇద్దరూ. కలవేని అశోక్ ( 22 ) సంవ త్సరాలు, ఎలబోతారం కుమార్ ( 28 ) సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. విధి నిర్వహ ణలో ఉన్న అప్పటి ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారని . నేడు సాక్షులను కోర్టు కానిస్టేబుల్ దేవరాజు ప్రవేశపెట్టగా పి పి శ్యాంప్రసాద్ సాక్షదాయాలను నిరూపించడంతో సివిల్ జడ్జ్ దుర్గం గణేష్ సాక్షాదారాలను పరిశీలించి లారీ డ్రైవర్ కు 10 నెలల జైలు శిక్ష విధించగా ఠాగూర్ అర్జున్ సింగ్ ను జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## పట్టపగలు దొంగల పట్టివేత ..కేసు నమోదు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని మొదటి బైపాస్ బస్టాండ్ ఏరియాలో పట్టపగలు దొంగలు చోరికి పాల్పడ్డారు. ఒద్దిరాల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీసు ఠానాలో ఫిర్యాదు చేశారు. శుక్రవారం మద్యహ్నం ప్రాంతంలో బస్టాండ్ ఏరియాలో ఉన్న తన కర్రిపాయింట్ దుకాణానికి వెళ్లి అదను చూసి దొంగలు భాధితుని ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో బీరువా తాళాలు పగులగొట్టి అందులో మూడుతులాలు బంగారు ఆభరణాలతో పాటుగా నగదు 25 వేలు చోరిఅయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారా..తెలిసిన వ్యక్తులే చేశారా అనే కోణంలో పోలీసులు రంగప్రవేశం చేసి ప్రొబేషనరీ ఎస్సై లక్ష్మ ణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట** : మండల కేంద్రంలో మార్కండేయ ఆలయ 67 వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం పూజకార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి రెడ్డి సంఘం జిల్లా అద్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.రాపల్లి దేవంతం,వనం రమేష్. వనం ఎల్లయ్య, మ్యాన వేణు,ఆడెపు భగవాన్,మేగికృష్ణ,దేవరాజు, చిరంజీవి,వనం శ్రీధర్ మార్కండేయ భక్త జనం పాల్గొన్నారు.

## రాజన్న గోశాలకు రైతులు గడ్డి వితరణ



**ప్రజాపక్షం/వేములవాడ:** భక్తి భావం చాటుకున్న పెద్దపెల్లి జిల్లాకు చెందిన జానకిరామ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు వేములవాడ రాజన్న గోశాలకు రైతులు గడ్డి వితరణ చేశారు. శనివారం రాజన్న ఆలయానికి సంబంధించిన తిప్పాపురంలోని గోషాలకు పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన కునుకుల రాముని పల్లె మారుతి నగర్‌కు చెందిన జానకి రామ్ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ వారు 45 ట్రాక్టర్ల వరిగడ్డిని భక్తి భావంతో గోశాల ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్‌కు అందజేశారు.

# జిల్లా షిటీమ్ బృందాలతో సమీక్షా

### జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:** జిల్లాలో బాలికల ,విద్యార్థినీల మహిళల సంగారెడ్డి జిల్లా పోలీసు షిటీమ్స్ రక్షణ ఉన్నట్లు మహిళలు ఏలాంటి వేదింపులకు గురైనా జిల్లా షీటీమ్స్ 8712656772కు సమాచారం ఇవ్వాలని, మహిళలు మౌనం వీడి నిర్బయంగా పిర్యాదు చేయాలని వేదింపుల నుండి బయటపడాలని జిల్లా షీ టీం సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలో షీటీం బృందాలతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ల వారీగా షీటీమ్స్ బృందాలు ఉన్నాయని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ స్కూల్స్ కళాశాలలు, బస్‌స్టాండ్ వంటి తదితర రద్దీ ప్రాంతాలో గస్తీ కాస్తూ అకతాయిలకు చెక్ పెట్టడం జరుగుతుందన్నారు. షీటీం కంప్లైంట్స్ క్యూర్ కోడ్ స్కానర్ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ క్యూఆర్ కోడ్‌ను వినియోగించి ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండైన పిర్యాదు చేసేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ షీటీం కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానర్ పోస్టర్లను జిల్లాలోని బస్సులలో ,బస్ స్టాండ్ లలో ,సినిమాహాల్లు, స్కూల్స్ కళాశాలలు ఇతర రద్దీ ప్రాంతాలలో అతికింబడి ఉంటాయని ఎవరైనా మహిళలు వేదింపులకు గురైనట్లైతే ఈ క్యూఆర్‌కోడ్ ను స్కాన్ చేయడం లేదా https\\ qrpolice gov in లింక్ లో గాని పిర్యాదు పేరు లోకేషన్ తదితర వివరాలను పూరించి సబ్మిట్ చేయగానే షీటీం విభాగానికి చేరుతుంది. తద్వారా త్వరిత గతిన స్పందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మహిళలు ఏలాంటి వేదింపులకు గురైన జిల్లా షిటీం నెంబర్ 871 2656772 కుకాల్ చేసి గాని వాట్స్ ఆప్ ద్వారా గాని క్యూఆర్ స్కాన్ చేసి గాని ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఫిర్యాది చేయవచ్చునన్నారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయిని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోం చేసుకోవాలసిందిగా జిల్లా ఎస్‌పిసూచించారు.

# వర్గల్ క్షేత్రంలో ప్రత్యేక పూజలు

### ప్రముఖ సిద్ధాంతి చంద్రశేఖర శర్మ

**ప్రజాపక్షం/గజ్వేల్:** సైనికుల క్షేమాన్ని కాంక్షిస్తూ ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో వేద పండితులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ ధర్మం వైపు నిలిచిన భారతావనిదే విజయమని స్పష్టం చేశారు. ముఖ్యంగా శ్రీ విద్యాధరి అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు, కృపాకటాక్షాలు దేశ సైనికులు, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. పాక్ ఉగ్రమూకల దాడికి ప్రతిఘటనగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మకంగా నిలిచి విజయ పరంపర కొనసాగిస్తుందని తెలిపారు. దేశ సంక్షేమం, సైనికుల సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ తెలంగాణ ప్రభుంత్వ తీసుకున్న నిర్ణయం మేరకు వర్గల్ క్షేత్రంలో ప్రతినిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిద్ధాంతి చంద్రశేఖర శర్మ వివరించారు.

# కులమతాలకు, పార్టీలకు అతీతంగా భారతదేశం ఐక్యతను చాటాలి

### పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,జిల్లా మాజీ జెడ్‌పిచైర్ పర్సన్ దావ వసంత



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులోని కోదండ రామాలయంలో శనివారం రోజున భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత్ గెలవాలని భారత సైన్యానికి భగవంతుడు శక్తిని ప్రసాదించాలని జగిత్యాల జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత్ గెలవాలని భారత సైన్యానికి మరింత బలం చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థించారు. సీత కన్నీరు రావణ సంహారం చేసిందని,ద్రౌపతి కన్నీరు వల్ల కురుక్షేత్ర యుద్ధం జరిగిందని ఒక సామాన్య భారతీయ మహిళ కన్నీరు ఆపరేషన్ సింధు అని అన్నారు. ఇలాంటి సందర్భాలలో కులమతాలకు పార్టీలకు అతీతంగా ఉండి భారతదేశం ఐక్యతను చాటాలని అన్నారు. పాకిస్తాన్ కాల్పుల్లో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ కి నివాళులు అర్పించారు. అనంతరం టీటీడీ నుండి మంజూరైన 10 లక్షల రూపాయల ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, మాజీ జడ్పీటీసీ మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం, జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్, నాయకులు వెంకటేశ్వర్ రావు, చింత గంగాధర్, ప్రశాంత్ రావు, గాజుల శ్రీనివాస్, అనురాధ, శిరీష, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, కమిటీ సభ్యులు, మహిళలు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు కృషి

### ఐఎంఎ అధ్యక్షులు డా. గూడూరి హేమంత్




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** సర్వైకల్ క్యాన్సర్ ముక్త్ భారత్ కొరకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు.స్థానిక ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల శాఖ, జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం సర్వేకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. గైనకాలజీ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ సి.పద్మిని మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజు రోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు.ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్. జి. శ్రీలత మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో జరిగిన వ్యాక్సినేషన్ లో 52 మంది బాలికలు, మహిళలు వ్యాక్సినేషన్ చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎం ఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, వైద్య నిపుణురాలు డాక్టర్ పద్మ రాథోడ్ ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కో ఆర్డినేటర్ పి.జానికి దేవి

**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:** ఈ నెల 13 పాలిసెట్ 2025 అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కో ఆర్డినేటర్ పి.జానికి దేవి తెలిపారు. జిల్లా కేంద్రంలో పరీక్షకు సంబందించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 13 వ తేదిన నిర్వహించే పరిక్షకు జిల్లాలో 2784 మంది విద్యార్థులు వ్రాయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు గాను జిల్లా కేంద్రంలో 1.సెయింట్ అంథోనీస్ ఉన్నత పాఠశాల, 2. ప్రభుత్వ డిగ్రీ మహిళ కళాశాల ,3 ఎస్.వి జూనియర్ కళాశాల, 4.కరుణ ఉన్నత పాఠశాల,5. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల,6. సెయింట్ ఆంథోనీస్ ఉన్నత పాఠశాల (శాంతినగర్) 7 ప్రభుత్వ పాలిటెక్నిక్ జోగిపేట మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల జానకి దేవి తెలిపారు. అభ్యర్థులు పరీక్షా ప్రారంభానికి ఒక గంట ముందు తమ పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు హెచ్‌బీ ,పెన్సిల్, బ్లాక్ బాల్ పాయింట్ పెన్, ఏరైజర్ తీసుకెళ్లాలని మంగళవారం ఉదయం 11 నుంచి మద్యాహ్నాం 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష ప్రారంభమైన తరువాత నిమిషం ఆలస్యమైన లోనికి అనుమతించోబోమని తెలిపారు. వేసవి దృష్ట్య విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యాలుకలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కోఆర్డినేటర్ పి .జానకిదేవి తెలిపారు.

# చట్టంపై అవగాహనకే పోస్టర్ల ప్రదర్శనలు

### సీనియర్ సిటీజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** వృద్ధుల సంరక్షణ చట్టం పై అన్నివర్గాల్లో అవగాహన కల్పించేందుకు గోడ పోస్టర్లను,కరపత్రాలను రూపొందించి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అతికించి ప్రదర్శిస్తున్నామని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.శనివారం జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల,మెట్ పల్లి డివిజన్‌లలోని పలు గ్రామాల్లో ఇబ్రహీం పట్నం,మల్లాపూర్,మెట్ పల్లి,కల్లూరు, కథలాపూర్,మేడిపల్లి,రాగోజి పెట్, పోరుమల్ల,తిప్పన్నపేట్,తిమ్మాపూర్,ఒడ్డాడు,రంగాపూర్,వెంకట్ రావు పేట తదితర పంచాయితీ కార్యాలయాల్లో హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ గోడల పై వృద్ధుల రక్షణ చట్టం అవగాహన పోస్టర్లను అతికించి,కరపత్రాలని పంచుతున్నామన్నారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో జిల్లా,డివిజన్,మండల కేంద్రాల్లో ,గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తు వృద్ధురాలు సంరక్షణ పోస్టర్లని అతికిస్తూ,కరపత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీల కార్యదర్శులు,మాజీ సర్పంచ్ లు, సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, కౌన్సిలింగ్ ప్రతినిధులు పి.సి.హన్మంత్ రెడ్డి,దిండిగాల విఠల్ ఎం.డి.యాకూబ్,,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,జగిత్యాల అధ్యక్షుడు బి.రాజేశ్వర్,నాయకులు ఇంద్రయ్య,,స్వామి,రాజ్ మోహన్,లక్ష్మీ నారాయణ,సౌడాల కమలాకర్,వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ క్షేత్రంలో...ఘనంగా శని త్రయోదశి వేడుకలు



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శనివారం శని త్రయోదశి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారు జామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శని త్రయోదశి మహోత్సవానికి అంకురార్పణ చేయగా, అనంతరం విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శ్రీ శనైశ్చర స్వామి వారికి తిల తైలాభిషేకం చేశారు. కాగా కుంభం, మీనం, మేషం, ధనుస్సు, సింహ రాశుల పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చారు. అలాగే గజ్వేల్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి స్వాతి తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు తైలాభిషేకం చేశారు. అంతేకాకుండా భక్తులు శ్రీ విద్యాధరి, శ్రీ శనీశ్వర, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ చంద్రమౌళీశ్వర, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర, శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర క్షేత్రాలను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

# జగిత్యాల అర్బన్ ఎంఇఓగా చంద్రకళ



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల అర్బన్ మండల నూతన విద్యాధికారిణిగా చంద్రకళ నియమితులయ్యారు. ఇప్పటివరకు పనిచేసిన భూమయ్య గత నెల 30న పదవీ విరమణ చేయడంతో ఖాళీ అయినా నేప థ్యంలో చంద్రకళను నియమించారు .శనివారం ఎంఇఓ చంద్రకళ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.పి ఆర్ టీయు జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు ఉన్నారు.

# ప్రారంభమైన వేసవి శిక్షణా శిబిరం



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులకు పలు క్రీడలలతో పాటు కరాటే, స్పోకెన్ ఇంగ్లీష్ లలో శిక్షణ ఇస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి తెలిపారు. ఈ శిక్షణలో 30మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారికి ఆయా క్రీడలలు ఇతర వాటిల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ శ్రీనివాస్, స్పోకెన్ ఇంగ్లీష్ అధ్యపకుడు పురుషోత్తం, కరాటే అధ్యపకురాలు శివాని, డ్రాయింగ్ మాస్టర్ రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సు మృతి

**ప్రజాపక్షం/నిజామాబాద్అర్బన్ :** జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోని ఆస్పత్రి పని చేస్తున్న నర్సు శనివారం ఉదయం మృతి చెందింది. కామారెడ్డి జిల్లా డోంగ్లికి చెందిన శిల్ప(27) గత ఏడేళ్లుగా ఈ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ వార్డులో విధులు నిర్వహిస్తుంది. నైట్ డ్యూటీ చేసిన అనంతరం రెస్ట్ తీసుకుంటున్నాని ఉదయం 6.30కి నిద్ర లేపాలని తోటి సిబ్బందికి చెప్పింది. ఉదయం 7.30 నిమిషాల సమయంలో తోటి సిబ్బంది ఆమెను పలకరించగా ఎలాంటి చలనం లేకపోవటంతో డాక్టర్లకు సమాచారమందించారు. డ్యూటీ లో ఉన్న వైద్యులు పరీక్షించగా ఆమె అప్పటికే మృతి చెందిందని గుర్తించారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్‌హెచ్ఒ రఘుపతి కేసు నమోదు చేసుకుని మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# నృసింహ స్వామి జయంతి, కల్యాణం



**ప్రజాపక్షం/ఎడపల్లి:** వైశాకశుద్ధ త్రయోదశి శ్రీ నరసింహ స్వామి జయంతి పురస్కరించుకొని నేడు ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం స్వామి వారి కళ్యాణం, జయంతి నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి కొండమాచార్యులు తెలిపారు. ఉదయం పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కళ్యాణం, సాయంత్రం స్వామి వారి జన్మదినం సందర్భంగా పల్లకి సేవ ఉంజాల్ సేవా ఉంటాయన్నారు. కార్యక్రమాలు ఉదయం ఆరు గంటలకే ప్రారంభమవుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలి : ఎంపిడిఒ



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్:** ప్రధాన రహదారిపై, చుట్టుపక్కల దుకాణదారులు పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి సునిల్‌ని ఆదేశించారు. శనివారం కాగజ్‌నగర్ మండల పరిధిలోని ఎన్‌జిఒఎస్ కాలనీ పాత చెక్‌పోస్టు నుంచి క్రాస్ రోడ్డు వెళ్లే ఆర్అండ్‌బి ప్రధాన రహదారిపై నీరు నిలిచి ఉండటం గమనించి వెంటనే కచ్చా రోడ్డు త్రవ్వించి నీరు వెళ్లే విధంగా చేశారు. ప్రధాన రహదారి నుండి బంధన్ ఫంక్షన్ హాల్ వెళ్లే దారిలో పైపు వేయించారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న మోటర్ సైకిల్, కార్లు, వాషింగ్ దుకాణాల యజమానులకు వ్యర్థం నీరు రోడ్డు పైకి రాకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా విధంగా లేదా పైప్ ద్వారా నాలీకి వెళ్లే విధంగా చూసుకోవాలని, దుకాణాల ముందు ప్లాస్టిక్ కవర్లు ఉన్న దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు.

# యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా సిద్ధి రమేష్ యాదవ్



**ప్రజాపక్షం/మంచిర్యాల :** యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఉస్మానియా యూనివర్సిటి అధ్యాపకుల ఆధ్వర్యంలో 2007లో ఏర్పడ్డ భారత యాదవ సమితి పలు కార్యక్రమాలు తీసుకొని విజయవంతంగా ముందుకెళ్తుంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని సంఘ కార్యక్రమంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో హైదరాబాద్‌కు చెందిన బొర్రాజు వెంకట్ యాదవ్ జాతీయ అధ్యక్షుగా, మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చెందిన సిద్ధి రమేష్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. వీరితో పాటు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కరీంనగర్‌కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు సందవేణి మంజుల వాణి యాదవ్‌ణు ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియకు ఉస్మానియా యూనివర్సిటి ప్రొఫెసర్ వ్యవహరించగా ఎన్నికల పత్రాలను మాజీ మంత్రి వర్యులు కృష్ణ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులుగా ఎన్నిక సిద్ధి రమేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం సమవేశాలు నిర్వహించి సమగ్ర మార్పు తీసుకొచేందుకు భారత యావ సమితి కృషి చేస్తుందని వెల్లడించారు. యాదవ విద్యావంతులు, యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ సామాజిక ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు

## బోధన్‌లో జర్నలిస్టల నిరసన



**ప్రజాపక్షం/బోధన్:** సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసుల దాడిని ఖండిస్తూ బోధన్ జర్నలిస్ట్ సంఘాల నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బోధన్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా జర్నలిస్ట్ సంఘం నాయకులు తేళ్ల రవి కుమార్, లింబూర్ లక్ష్మ ణ్‌లు మాట్లాడుతూ.. సాక్షి ఎడటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిలో ఏపి రాష్ట్ర పోలీసులు దౌర్జన్యంగా చొరబడి సోదాలు నిర్వహించడం ఓ ఉగ్రవాది పట్ల వ్యవహరించిన తీరుగా ధనుంజయ్ రెడ్డిని బెదిరించిన పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఏపీ ప్రభుత్వ పోలీసులు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా ఎడిటర్ హోదాలో ఉన్న ధనుంజయ్ రెడ్డి ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అని, పత్రిక స్వేచ్ఛ, వ్యక్తిగత స్వేచ్ఛను హరించే చర్య అని పేర్కొన్నారు. ఏపీ కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగా పరిగణిస్తున్నామని మండిపడ్డారు. ధనుంజయ్ రెడ్డిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు , సాక్షి బోధన్ ఆర్‌సి ఇన్‌ఛార్జి గడ్డం గంగులు, గణేష్, శ్రీనివాస్, అనిల్, క్రిష్ణ, సునీల్, సాక్షి టీవీ రిపోర్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో నేడు బిసి పల్లెబాట యాత్ర



**ప్రజాపక్షం/మంచిర్యాల:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే గ్రామ, గ్రామీణ జాగృతికై మేమెంతో... మాకంత పల్లెబాట యాత్రను విజయవంతం చేయాలని బిసి జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిసి ఆజాది ఫడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ గ్రామ, గ్రామీణ జాగృతికై మేమెంతో.. మాకంత పల్లెబాట యాత్రను గత కొన్ని రోజులు క్రిత కొండ లక్ష్మ ణ్ బాపూజీ స్వగ్రామమైన ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల వారిగా తిరుగుతూ బిసి సబ్బండ వర్గాలను ఒకటి చేసి సభలను, రౌండ్ టేండ్ సమావేశాలను, ర్యాలీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈనెల 11 ఆదివారం రోజున మంచిర్యాల పట్టణానికి చేరుకోవడం జరుగుతందని అన్నారు. ఈ యాత్రకు స్వాగతం తెలిపి, సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని బస్టాండ్ నుంచి ఐబి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. పల్లెబాట కార్యక్రమానికి జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు, రాజకీయ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, కవులు, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, బిసి కుటుంబ సభ్యులు, బిసి మద్దతు దారులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జెఎసి నాయకులు పరికిపండ్ల అశోక్, వడ్డేపల్లి మనోహర్, గుమ్మల శ్రీనివాస్, విద్యార్థి నాయకులు చేరాల వంశీ, హరీష్ గౌడ్, బిసి జిల్లా నాయకులు గజ్జలి వెంకన్న, బిసి యువజన నాయకులు, లతీఫ్, ఎర్రోళ్ల రాజు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# సక్కి సురేష్‌కు దళిత రత్న అవార్డు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు సక్కి సురేష్‌కు దళితుల పట్ల ఆయన చేస్తున్న సేవలను గుర్తించి దళిత రత్న అవార్డును అందజేసినట్లు తెలిపారు. మాలమహానాడు ఉద్యమ మాజీ నేత కీ॥శే॥ పోతుల విఘ్నేశ్వరరావు 73వ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్ యూసుఫ్ గూడ, సాయిగిరి పాఠశాలలో జయంతినిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చెరుకు రాంచందర్, మాల సంఘాల జెఎసి కమిటీ వైస్ చైర్మన్ సక్కి గంగాధర్ పాల్గొన్నారు. సమావేశంలో పివి.రావు జయంతిని పురస్కరించుకుని దళితరత్న బిరుదులతో సత్కరించామని తెలిపారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులుగా దళితుల పట్ల ఆయన చేస్తున్న సేవలను గుర్తించి దళితరత్న అవార్డు బహుకరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సం దర్భంగా దళిత రత్న అవార్డు గ్రహిత సక్కి సురేష్ మాట్లాడుతూ దళితుల, బహుజనుల అభివృద్ధి కోసం వారు ఎదుర్కొంటున్న సమస్యలపై మరింత పోరాడి వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో చోరీ

## హుండిని కట్టర్‌తో కట్ చేసి నగదు.. కానుకల చోరి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. ఆలయంలో గల హుండిని కట్టర్‌తో కట్ చేసి హుండిలోని నగదును దోచుకెళ్లారు. హుండిలో దాదాపు 12వేల రూపాయాల వరకు నగదు, బంగారం, వెండి ఇతర కానుకలు ఉండి ఉండవచ్చునని ఆలయ జూనియర్ అసిస్టెంట్ రఘు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆలయంలో గతంలో ఇదే మాదిరిగా పలుమార్లు దొంగతనాలు జరిగాయి. ఈసారి కూడా పాత నేరస్తులే ఈ చర్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. దొంగలు ఆలయం ప్రధాన ద్వారంపై ఉన్న గోడ సహాయంతో లోపలికి చేరుకొని ఈ దొంగతనానికి పాల్పడట్లు ఆలయ అధికారులు భావిస్తున్నారు. ఆలయ ఈఓ నాయికం రాములు ఈ విషయమై ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై వంశీకృష్ణా రెడ్డి, పోలీసులు ఆలయానికి వచ్చి చోరి జరిగిన తీరును పరిశీలించారు. ఆలయ ఈఓ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పెన్షన్ అనేది ఉద్యోగుల ప్రాథమిక హక్కు

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** పెన్షన్ అనేది ఉద్యోగుల ప్రాథమిక హక్కు అని దాన్ని తీసివేయాలని చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను నివారించాలని ఆల్ పెన్షనర్స్, సీనియర్ సిటిజన్ల జిల్లా కన్వీనర్ కె.రామ్మోహన్‌రావు అన్నారు. శనివారం పెన్షన్ భవన్‌లో మాట్లాడుతూ ప్రభుత్వాలు పెన్షన్ ఖర్చులు పెరిగాయని, రిటైర్డ్ ఉద్యోగులు ఎక్కువ కాలం బతుకుతున్నారని బడ్జెట్‌లో ఉద్యోగవర్గం జీతభత్యాలు, పెన్షన్ ఖర్చులు ఎక్కువయ్యాని సాకు చెబుతూ ఈ ప్రభుత్వాలు పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని చూస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే సీపీఎస్, యూనిఫైడ్ పెన్షన్ స్కీం, పాత పెన్షనర్లు,క ఒత్త పెన్షనర్ల డిఎను ఫ్రీజ్ చేయటం లాంటి చర్యలకు ప్రభుత్వాలు పాల్పడుతున్నాయన్నారు. వీటన్నింటిని చర్చించేందుకు 11న ఆ దివారం పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ భవన్‌లో ఉద యం 10 గంటలకు సదస్సును ఏర్పాటు చేయటం జరుగుతుందని దీనికి జిల్లా వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును వి జయవంతం చేయాలని కోరారు. జిల్లా పెన్షనర్లు, సీనియర్ సిటిజన్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నా రు.

# 20నెలలుగా పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్..

## ఆర్థిక ఇబ్బందుల్లో ఉపాధ్యాయ దంపతులు.. గుండెపోటుతో ఆందోళన

**ప్రజాపక్షం/ఎడపల్లి:**తమ కుమార్తె వివాహం కోసం దాచు కున్న సొమ్ము, అపై వచ్చిన గుండెపోటుతో ఆర్థికంగా చితికి పోయిన ఉపాధ్యాయ దంపతుల పరిస్థితి దయనీయంగా మారింది. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నాపల్లి జడ్పీహెచ్ఎస్‌లో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎం.శ్రీనివాస్ రెడ్డి, బోధన్ మండలం అందాపూర్ జెడ్‌పిహెచ్ ఎస్‌లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న ఆయన భార్య అరుణలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టా డుతున్నారు. గత ఏడాది మే 23న వీరి పెద్ద కుమార్తె వివాహం జరిగింది. ఆ సమయంలో శ్రీనివాస్ రెడ్డి తన జీపీ ఎఫ్ ఖాతా (5872) నుంచి రూ. 5,00,000 కలిపి మొత్తం రూ. 9,25,000 ఉప సంహరణ కోసం దరఖాస్తు చేసుకు న్నారు. ఆగస్టు 2023లో ఈ మొత్తాన్ని కుబేర్ కు పంపించిన ప్పటికీ, ఇప్పటికీ 20నెలలు గడిచినా వారి ఖాతాల్లో జమ



కాలేదు. ఇదిలా ఉండగా ఫిబ్రవరి 2024లో శ్రీనివాస్ రెడ్డికి తీవ్రమైన గుండెపోటు రావడంతో వైద్యులు మూడు స్టంట్లు వేశారు. ఆ సమయంలోనే ఆరు లక్షల రూపాయాలకు పైగా ఆస్పత్రి ఖర్చు వచ్చింది. దురదృష్ట వశాత్తు నవంబర్ 2024లో వేసిన స్టంట్లు విఫలం కావడంతో ఆయనకు బైపాస్ సర్జరీ చేయాల్సి వచ్చింది. ఈసారి కూడా దాదాపు ఏడు లక్షల రూపాయాల వరకు ఖర్చు అయ్యింది. కుమార్తె వివాహ ఖర్చులతో పాటు రెండుసార్లు గుండె సంబంధిత సమస్యల కోసం అయిన భారీ వైద్యఖర్చులతో శ్రీనివాస్ రెడ్డి దంపతులు తీవ్రంగా కుంగిపోయారు. ఆస్పత్రి ఖర్చులు కాకుండానే అదనంగా రెండు లక్షల రూపాయల వరకు అప్పులు చేయాల్సి వచ్చిందని శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా చిన్న అమ్మాయి పెళ్లి చేయాలనే ఆలోచన వస్తేనే జ్వరం వస్తుంది. నా గుండె ఇది వరకే బలహీనప డింది. నాకు మరో గుండె లేదంటూ తన ఆందోళనను శ్రీని వాస్ రెడ్డి వివరిస్తున్నారు. 20నెలలుగా మంజూరు కాకుండా పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ సొమ్ము తమకు అత్యవసరమని, దానిని వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని వేడు కుంటున్నారు. ఈ ఉపాధ్యాయ దంపతుల పరిస్థితి ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే వారికి న్యాయం చేయాల్సిన అవసరం సంబంధిత శాఖ అధికారులపై, ప్రజా ప్రతినిధులపై ఎంతైనా ఉంది.

## ప్రాణాలర్పించిన వీర జవాన్‌కు నివాళులు



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** దేశ ప్రజల శ్రేయ స్సుపై దేశ భద్రతలో ప్రాణాలను సైతం లెక్కచే యకుండా యుద్ధం చేసి ప్రాణాలు అర్పించిన అమర జవాన్ మురళి నాయక్‌కు కాంగ్రెస్ పా ర్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళి అ ర్పించారు. ఈ మేరకు శనివారం మండల కే ంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ము రళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసి సి నాయకులు జువ్వాడి కృష్ణారావు, కిసాన్ సె ల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, నాయకుడు నారాయణ రెడ్డి, నర్సయ్య, రవీందర్, ఆనంద్ గౌడ్, కిరణ్, మైపాల్ తదితరులు ఉన్నారు.

## ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**జగిత్యాల జిల్లా లో ని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో సప్తమ బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు సుప్రభాత సేవ, నిత్య అభిషేకాలు, సాయం కాలం సమయాన హరే రామహరే కృష్ణ నామ సంకీర్తనలు చేపట్టారు. హనుమాన్ భజన మండలి జగిత్యాల అల్లీపూర్ చల్‌గల్ పూరేల్లి రాజన్న, బండారి ముత్తయ్య పడాల శంకర్ ఆధ్వర్యంలో భజన చేశారు. తదుపరి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరి వోడ్నాల శ్రీని వాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్, ఆలయ అర్చకులు చిలుకముక్క నాగరాజు, చిలుకము క్క విష్ణు అధ్యక్షులు పాల్తెపు శంకర్, ధనుంజ య్, విద్యాసాగర్, తావుటు రాంచంద్రం, పెద్ది శ్రీనివాస్, గుండ శ్రీనివాస్, పూర్ణ చందర్, ప్ర వీణ్, సింహాద్రి, మహేష్ , మహిళ సమితి స భ్యులు వోడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ భారతి పాల్గొన్నారు

## వాటర్ ప్లాంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాలలోని హైదర్‌పల్లె గ్రామంలో మాజీ సర్పంచ్ దారు కోట పెద్ద గంగారాం వారి మినరల్ వాటర్ ప్లాంట్‌ను మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవ న్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరం సద్వినియోగం



**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం, రూరల్ పాఠశాలలో చదువుతున్న 6నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం బోధన్ ప్రభుత్వ పాఠశాల జేసీలో ప్రారంభించినట్లు మండల విద్యాధికారి నాగయ్య తెలిపారు. ఏ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థినీ విద్యార్థులకు ఈ నెల 25 వరకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యార్థినీ, విద్యార్థులకు సంగీతం, నృత్యం, కరాటే, హార్ట్ క్రాఫ్ట్, డ్రాయింగ్ అంశాలలో శిక్షణ ఇవ్వ బడుతుందన్నారు. మొదటి రోజు 46మంది విద్యార్థినీ విద్యార్థులు వేసవి శిక్షణలో పాల్గొన్నారని పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు వేసవి శిక్షణలో అన్నీ అంశాలను చక్కగా నేర్చుకోవాలని, భవిష్యత్తులో ప్రతి అంశం నిజజీ వితంలో ఉపయోగపడుతుందని, ఆసక్తి గల విద్యార్థులు ఉంటే ప్రభుత్వ పాఠశాలలో జేసీలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు ఖైరాన్, సాయిలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు..





**ప్రజాపక్షం/తానూర్ :**ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతు లకు శనివారం ఎల్వి గ్రామంలో క్లస్టర్ అధికారి యోగేష్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ అయిల్ ఫామ్ సాగుచేసిన రైతులకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు,అధిక దిగుబడి సాధించే అవగాహన కల్పించారు.పంట టన్ను ధర 21వేలకు చేరుకుందని వివరించారు.కొత్తగా నాటుకునేందుకు రైతులకు అవకా శాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.ఆసక్తిగల రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని,అయన అన్నారు.ఈ కార్యక్ర మంలో రైతులు కృష్ణ,బాలజీ తదితరులు పాల్గొన్నారు.
**లోకేశ్వరం :**పంపగుడి గ్రామంలో రైతు శ్రీనివాస్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో శనివారం ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారులు యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డిజిఎం మల్లేశ్వర రావు మాట్లా డుతూ..ఆయిల్ ఫామ్ నాటే రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు.ఆయిల్ ఫామ్ నాటుకునే రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలన్నీ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. బైంసా డివిజనల్ ఏరియా మేనేజర్ ఆడేపు శేఖర్,పీఏసీఎస్ చైర్మన్ రత్నా కర్ రావు,మండల ఆయిల్ ఫామ్ క్లస్టర్ ఆఫీసర్ ఎం.స ంతోష్,మాజీ సర్పంచ్‌లు,రైతులు తదితరులు ఉన్నారు.

## భారత ఆర్మీకి మద్దతుగా విద్యార్థి , ప్రజా సంఘాలు



**ప్రజాపక్షం/ మంచిర్యాల :**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాకిస్థాన ముష్కరుల కాల్పుల్లో తెలుగు జవాన్ సైనికుడు మురళి నాయక్ మృతికి సంతాపకం వ్యక్తం చేశారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో ఆపరేషన్ సిందూర్‌కు సంఘాభావం తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ సందర్బంగా విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పాకిస్థాన్ పై భారత్ చేస్తున్నది ధర్మయుద్ధమని, అంతా ఏకమై భారత సైన్యా నికి అండగా నిలుద్దామని, ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌లోకి తొమ్మిది మంది ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం విజయవంతంగా ధ్వంసం చేసిందని ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్‌కి మద్దతుగా భారత సైన్యానికి సంఘీభావంగా సరిహద్దుల్లో విధులు నిర్వర్తి స్తున్న క్రమంలో పాకిస్థాన్ దాడుల్లో వీరమరణం పొందిన సైనికుడు మురళీ నాయక్‌కు సంతాపం వ్యక్తం చేశారు సైన్యం వల్ల మనకు రక్షణ కలుగుతుందని, కాబట్టి వారికి ధైర్యం, స్థైర్యాన్ని నింపేందుకు ఈ కార్య క్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, ప్రజా సంఘ నాయకులు చిక్కకుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ, పరికిపండ్ల అశోక్, వడ్డేపల్లి మనోహర్, గుమ్మల శ్రీనివాస్ గజ్జల్లి వెంకన్న, లతీఫ్, రాజకుమార్, సందీప్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని నాసిరకం సిసిరోడ్లు



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ మండలం గోసం పల్లె,గో డలపంపు,దిలావర్పూర్,పాత ఎల్లాపూర్ తదితర గ్రామపంచాయతీ పరిధిలో నూతన సిసిరోడ్లు వేశారు.కానీ ఆ సిసి రోడ్ల నాణ్యతను ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరి స్తున్నారు. ఇప్పటివరకు అధికారులనిర్లక్ష్యంతో ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది కావున ఇప్పటికైనా వెం టనే రెండు మూడు రోజులలో ప్రభుత్వ అధికారులు చర్యలు తీసు కోవాలి లేదంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుంది.ఇప్పటికైన పర్యవేక్షణ చేసి సిసి రోడ్లు ఎవరి ఇంటి నుండి ఎవరి ఇంటి వరకు పోసినారో తెలుపలి అన్నారు. కొంతమంది అధికార పార్టీ చిన్నచిన్న లీడర్లు,ఇతర అధికార పార్టీ లీడర్లు కలిసి వారికి ఇష్టం వచ్చిన చోట్ల సీసీ రోడ్లను పోసుకోవడం జరుగుతుంది అని,గ్రామపంచాయతీ రికార్డులను పట్టి సిసి రోడ్లు వేయాలి కానీ గ్రామపంచాయతీకి సంబంధం లేని చోట రోడ్లు వే స్తున్నారని లీడర్ల ఇంటి ఇంటి చుట్టూ సిసి రోడ్లను వేయించు కోవ డం జరుగుతున్న ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వ్యవ హరిస్తున్నారు.ప్రభుత్వ అధికారులు ఎక్కడైతే సిసి రోడ్ల ను పో స్తున్నారో అక్కడికి వెళ్లి రోడ్లను నిర్మాణం చేపట్టాలి కానీ నాణ్యత ఉ న్నదా లేదా అని పర్యవేక్షించకుండా నాసిరకమైన రోడ్లకు బిల్లులు ఎంబి రికార్డులు తయారుచేసి ప్రభుత్వ సొమ్మును కాజేయడం జ రుగుతుంది.అధికారులు నాలుగు మధ్యలో ఉండి పర్యవేక్షణ జర పకుండానే సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం సబము కాదని ఒకవేళ ప్ర భుత్వ అధికారులు పర్యవేక్షణ చేసినట్లయితే రోడ్లు వేసిన చోట్ల మ ళ్ళీ సిసి రోడ్లను ఏ విధంగా చేపడతారూ,భవిష్యత్తులో ఇలాంటి నా సిరక వ్యవస్థను లేకుండా చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డి మాండ్ చేస్తున్నామని సిపిఐ పార్టీ నిర్మల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.ఆర్.ఉపాలి అన్నారు.

## హనుమాన్ స్వాముల నగర కీర్తన..



**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణంలోని కిసాన్ గల్లీ హనుమాన్ దీక్షా సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం దీక్షాపరుఉ నగర కీర్తన (శోభాయాత్ర)ఘనంగా నిర్వహించారు.అంజన్న ఇష్టదినమైన శనివారం శ్రీ రోకడేశ్వర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.వేకువ జామున 4 గంటలకు అంజన్న కు అభిషే కం, అలంకరణ,మహాహారతి ఇచ్చారు.వందకు పైగా హనుమాన్ స్వా ములు ఆలయం నుండి ప్రారంభమైన శోభాయత్ర కిసా న్గల్లీ, నేతాజీనగర్ కాలనీల్లో పలు వీధుల గుండా సాగింది.దారి పోడవున స్వాములు జై హనుమాన్,జై శ్రీరాం అంటూ ముందుకు సాగా రు.ఉదయం వేళలో హనుమాన్ నామస్మరణతో కాలనీలు మార్మో గాయి. గురుస్వామి ,స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.